635) దేవగాంధారి

ప॥ అంతటిదైవమ వటుగాగా । చెంత నిన్ను గూర్చినదే ఘనము ॥

చ॥ వెరవున బంచమవేదసారములు । సిరుల నినునుతించిననుతులు ।

***************************************************************************



***************************************************************************

సరవితోడి బహుశాస్త్రసంతతులు । నిరతి జెప్పెడివి నీకథలు ॥

చ॥ కొంగుపైడియగుగురుమంత్రంబులు । సంగడి వైష్ణవసంభాషలు ।
నింగికి భూమికి నిజపురాణములు । సంగతిగల నీసంకీర్తనలు ॥

చ॥ పూనినవిధుల మహోపనిషత్తులు । నానాగతి నీనామములు ।
వీనులకును శ్రీవేంకటేశ మీ- । జ్ఞానార్థములు మిముజదువుచదువులు ॥